

# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 21 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 5


# ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చులు విధిగా నమోదు చేయాలి


### వ్యయ పరిశీలకులు శంకర్ నంద మిశ్రా



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి**

జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక  అలా తో వయ్య పరిశీలకులు శంకర్ నంద మిశ్రా శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన  మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ చేసిన నాటి నుండి పోలింగ్ జరిగే వరకు ప్రతి రూపాయి ఖర్చును వయ్య పరిశీలకుల బృందాలు నమోదు చేయాలని సూచించారు. అన్ని బృందాలు సమన్వయంతో పని చేయాలన్నారు. డబ్బు, మద్యం ప్రలోభాలకు లొంగకుండా ప్రజలను చైతన్యపరచాలన్నారు. బ్యాంకు ఖాతాలను, డిజిటల్ లావాదేవీలను తనిఖీ చేయాలన్నారు. ర్యాలీలు, సమావేశాలు జరిగినప్పుడు ఎన్నికల సంఘం నిర్ణయించిన ధర ప్రకారము ఖర్చు నమోదు చేయాలని సూచించారు.

# ఎన్‌కౌంటర్‌కు నిరసనగా బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్టులు




2లో

# ప్రాణం ఖరీదు 10 వేలా..?

### అధికారం నిర్లక్ష్యానికి వ్యక్తి మృతి





**ములకలపల్లి, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:**

ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ములకలపల్లి బురుగువాయి ఆర్ అండ్ బి రహదారి పై రింగిరెడ్డి పల్లి సమీపంలో పాములేరు వాగుపై ఐటిడిఎ నిధులతో హై లెవల్ వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వంతెన నిర్మాణం కోసం గుత్తేదారు అదే ప్రదేశంలో ఉన్న లో లెవల్ చప్టా ను

మిగతా 2 లో..

## అడవి పండ్లు...

### ప్రకృతి నేస్తాలు తునికి పండ్లు.. చింతచిగురుతో చింత ఉండదు..

### గిరిజనుల ఆర్థిక వనరు విప్పపూలు..

# ఆదివాసీలకు జీవనోపాధి

ఏజెన్సీ ప్రాంతంలో జీవించడం మనమందరం చేసుకున్న అదృష్టమేనని చెప్పుకోవచ్చు. గిరిజన గూడాల నుండి ప్రతి ఏడాది వేసవిలో ప్రకృతిలో సహజంగా లభించే విప్పపువ్వు, తునికి పండ్లు, చింత చిగురు, పాల పండ్లు , అల్లి పళ్ళు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను మైదాన ప్రాంత వాసులు అంతగా చూసి ఉండరు. అడవిలో లభించే ఈ పండ్లు ఆదివాసులకు ఉపాధిగా మారాయి.

2 లో



■ గుండాల, ప్రజాజ్యోతి

# ప్రాణం ఖరీదు 10 వేలా..?



(మొదటి పేజీ తరువాయి)

ధ్వంసం చేసి అదే ప్రదేశంలో వాహన రాకపోకలకు అంతరాయం కలగకుండా డైవర్సన్ ఏర్పటు చేశారు. కానీ వాగు నుంచి వచ్చే వాగు నీరు వెళ్ళటానికి అవకాశం లేకుండా డైవర్షన్ నిర్మించడంతో వాగులో 15 నుంచి 20 ఇరవై అడుగుల నీరు నిలిచిపోయింది. మండల కేంద్రానికి చెందిన కొట్టే శ్రీను (40) కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తుంటాడు. శనివారం పశువులు మేపేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందాడు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎస్సై రాజా మౌళి స్థానికులు, ఫైర్ సిబ్బంది, సహకారంతో మృతదేహానికి వెలికి తీసి, పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుని భార్య, కుమార్తె ఉన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి, పని ఈ ప్రదేశం లో హెచ్చరిక సూచికలు ఏర్పటు చేయకుండా వదిలేయడంతోనే కొట్టే శ్రీను మృతి చెందాడని, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదిలావుండగా మృతునికి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఇచ్చి చేతులు దులువుకున్నట్లు సమాచారం.

# అడవి పండ్లు ఆదివాసీలకు జీవనోపాధి..

**గుండాల, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:** ఏజెన్సీ ప్రాంతంలో జీవించడం మనమందరం చేసుకున్న అదృష్టమేనని చెప్పుకోవచ్చు. గిరిజన గూడాల నుండి ప్రతి ఏడాది వేసవిలో ప్రకృతిలో సహజంగా లభించే విప్పపువ్వు, తునికి పండ్లు, చింత చిగురు, పాల పండ్లు , అల్లి పళ్ళు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను మైదాన ప్రాంత వాసులు అంతగా చూసి ఉండరు. అడవిలో లభించే ఈ పండ్లు ఆదివాసులకు ఉపాధిగా మారాయి.

**ప్రకృతి నేస్తాలు తునికి పండ్లు..**

ఎండాకాలం వచ్చిందంటే గిరిజన గుడాల ప్రకృతి అందించే సంపదపై ఆధారపడతాయి. ముఖ్యంగా ఈ మాసంలో తునికి పండ్ల సేకరణ. వాటి అమ్మకాలు గిరిజనులకు కొంత ఆర్థిక అభివృద్ధిని చేకూరుస్తాయన్నారు.

**చింతచిగురుతో**

**చింత ఉండదు..**

చింత చిగురు రుచి తెలియని వారు ఉండరు . ఆకురాలు సమయంలో చిగురించే చింత చిగురికి ఎంతోమంది అభిమానులు ఉన్నారు. ఆయుర్వేద గుణాలు కలిగి ఉన్న చింతచిగురు చాలామంది పలు రకాల వంటకాల్లో వాడుతూ ఈ సీజన్ లో రుచిని ఆస్వాదిస్తారు. చింతచిగురు ఎక్కువగా దొరికే సమయాల్లో ఎండబెట్టి నిలువ చేసుకొని వాడుతుంటారు. చింతచిగురులో 'సి' విటమిన్ పుష్కలంగా కలిగి ఉన్నందున తింటే బలవర్ధకమని వైద్యులు సూచిస్తారు. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. చింతచిగురులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో ఇది సహజ సిద్ధమైన లాక్సేటివ్ గా పని చేస్తుంది . ఫినాల్స్ అండ్ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడంతో చింతచిగురు చెడు కొలెస్ట్రాల్ తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ ను ఇస్తుంది. ఈ చిగురు ఉడికించిన నీటితో పుక్కిలిస్తే గొంతు నొప్పి , మంట వాపు లాంటి రుగ్మతలు తగ్గుతాయని వైద్యులు చెబుతున్నారు.

**గిరిజనుల ఆర్థిక వనరు**

**విప్పపూలు..**

విప్ప పువ్వు తెలంగాణలో దొరికే ప్రకృతి ప్రసాదం. దీని గురించి చాలా తక్కువ మందికి తెలుసు . ఏజెన్సీ వాసులకు దీని పరిచయం అక్కర్లేదు. దీంతో తయారు చేసిన సారా మత్తెక్కిస్తోంది. ఆదివాసీలకు ఇది మంచి ఆదాయ వనరు కూడా అయితే ఈ పువ్వుతో మత్తెక్కించే సారాయే కాకుండా చాలా వాటిలో ఉపయోగిస్తారు. వీటి గింజల నుండి సేకరించిన నూనెతో ఆహార పదార్థాలు వండుకుంటారు. అంతేకాక భారతదేశంలోని మెజార్టీ ఆడవాళ్లలో ( రక్తహీనత ) రక్తంలో హిమగ్లోబిన్ తక్కువగా ఉండటం కనపడుతుంది. గర్భిణీలో హిమ గ్లోబల్ 3 నుంచి 5% కూడా ఉండక ఎర్ర రక్త కణాలు తగ్గిపోతున్నాయి. దీంతో వారిలో వ్యాధి నిరోధక శక్తి తగ్గి వివిధ రకాల రోగాల బారిన పడుతున్నారు. విప్ప పువ్వులో ఉండే ఐరన్ కు రక్తహీనత తగ్గించే లక్షణాలు ఉన్నాయి. అలాగే ఇతర పోషకాలు ఎన్నో ఉన్నాయి. దీంతో ఇప్పు పువ్వుతో చేసిన లడ్డూలు రొట్టెలు, పల్లి పట్టీలు, ఐటిడిఏ ఆధ్వర్యంలో గర్భిణీలకు అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇలా ప్రకృతిలో లభించే సహజ పంటల ద్వారా మానవాళికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతున్నాయి.

# స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు








**భద్రాద్రికొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి**

అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఆర్డీఓ ఆఫీస్ లో గల ఈవీఎం గోదామును పరిశీలించారు. జిల్లా పరిధిలో ఉన్న 5 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 316 బ్యాలెట్ యూనిట్లు, 316 కంట్రోల్ యూనిట్లు, 354 వివిప్యాట్లు రామచంద్ర డిగ్రీ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు. భద్రాచలం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 225 బ్యాలెట్ యూనిట్లు, 225 కంట్రోల్ యూనిట్లు, 252 వివిప్యాట్లు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో, అశ్వరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 230 బ్యాలెట్ యూనిట్లు, 230 కంట్రోల్ యూనిట్లు, 257 వివిప్యాట్లు అశ్వరావుపేటలోని అగ్రికల్చరల్ యూనివర్సిటీ కాలేజీలో భద్ర పర్చడం జరుగుతుందని, ఇల్లందు అసెంబ్లీ సెగ్మెంట్కు కేటాయించిన 302 బ్యాలెట్ యూనిట్లు,302 కంట్రోల్ యూనిట్లు,338 వివి ప్యాడ్లు, ఇల్లందు సింగరేణి బాలికల పాఠశాలలో భద్రపరిచినట్లు, పినపాక అసెంబ్లీ సిగ్మెంటు కేటాయించిన 312 బ్యాలెట్ యూనిట్లు,312 కంట్రోల్ యూనిట్లు,350 వివి ప్యాట్లు మణుగూరుజిల్లా పరిషత్ హైస్కూల్లో భద్రపరిచినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల విభాగం తాసిల్దార్ దార ప్రసాద్ కొత్తగూడెం ఎంఆర్ఓ పుల్లయ్య, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సమితి సభ్యులు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ అగర్వాల్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఎన్‌కౌంటర్‌కు నిరసనగా బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్టులు

**భద్రాచలం, 20 ఏప్రిల్, ప్రజాజ్యోతి:**

చతిస్గడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా అపాటోల, కల్పర్ అడవుల్లో ఏప్రిల్ 16వ తారీఖున జరిగిన ఎన్కౌంటర్ ను నిరసిస్తూ ఏప్రిల్ 25వ తారీఖున మావోయిస్టు పార్టీ బంద్ కు పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ నార్త్ సబ్ జోనల్ బ్యూరో మంగ్లీ సోషల్ మీడియా వేదికగా లేఖ విడుదల చేశారు. ఎన్కౌంటర్ నిరసనగా నారాయణపూర్, కాంకేర్, మోహ్లా-మన్పూర్ జిల్లాలో బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. కాంకేర్ జిల్లాలోని అపాటోల అడవిలో భద్రతా బలగాలు జరిపిన ఘోరమైన మారణకాండలో 29 మంది సహచరులను కోల్పోయామని తెలిపారు. లేఖలో ఎన్కౌంటర్లో మరణించిన మావోయిస్టులకు ఘన నివాళులర్పించారు. పోలీసుల దాడిలో కొంతమంది తమ సహచరులు తప్పించుకొని అపటోలా, కల్పర్ మధ్య అడవిలో ఆశ్రయం పొందగా వారి సమాచారం తెలుసుకున్న పోలీసులు శిబిరంపై దాడి చేశారని తమ సహచరులు కొంతమంది తప్పించుకోగా గాయపడిన ఎనిమిది మందిని హింసించి దారుణంగా చంపారని, 11 మంది నిరాయుధ సహచరులను సమీపంలోని అమరవీరుల మారక చిహ్నాలకు తీసుకువెళ్లి అమానవీయంగా కర్రలతో కొట్టి బుల్లెట్లతో కాల్చి చంపారని ఆరోపించారు. 1:38 కి ప్రారంభమైన కాల్పులు మధ్యాహ్నం మూడు గంటలకు ముగిసిన తర్వాత సాయంత్రం 6 గంటల వరకు అడపాదడపా కాల్పులు జరిపింది నిరాయుదులైన మావోయిస్టు సహచరులను చంపడానికేనని అన్నారు. మీడియాలో మొదట 12 మృతదేహాలు లభ్యమయ్యాయని వార్తలు వచ్చి, ఆ తర్వాత అరగంట వ్యవధిలో 18 మృతదేహాలు లభ్యమైనట్లు వార్తలు వచ్చాయని గంట కూడా గడవకుండా 29 మృతదేహాలు కనుగొన్నట్లు వార్తలు ప్రసారం చేయబడ్డాయని నిజానికి ఈ దాడిలో బుల్లెట్ల కారణంగా 12 మంది సహచరులు మాత్రమే మరణించారని మిగిలిన 17 మంది సహచరులను పోలీసులే పట్టుకొని దారుణంగా హత్య చేశారని అన్నారు. కేంద్రంలోని ఫాసిస్టు పాలక ప్రభుత్వం జారీ చేసిన సూరజ్ వ్యూహాత్మక పథకం కింద కొనసాగుతున్న ఆపరేషన్ కమర్లో ఈ ఊచకోత భాగమేనని, ఛత్తీస్గఢ్లో ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్న గిరిజనుడే గిరిజనులను ఊచకోతకోయిస్తున్నారని అన్నారు. ఈ మారణకాండ కు వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామిక వాదులు, యువత, ప్రగతిశీల, లౌకిక, విప్లవాత్మక సామాజిక సంస్థలు విభాగాలు తమ స్వరాన్ని లేవనెత్తాలని అపాటోల అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ కోసం పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా అనుకూల మీడియా ప్రతినిధులు సంఘటన స్థలాన్ని సందర్శించి వాస్తవాలను ప్రపంచానికి అందించాలని విజ్ఞప్తి చేశారు. 29 మంది అమరవీరుల మృతదేహారాలను తీసుకువెళ్లడంలో వారి కుటుంబాలకు సహాయం చేయాలని, వారి మృతదేహాలకు గౌరవప్రదమైన అంత్యక్రియలు చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 25న జరగనున్న బంద్ కు అత్యవసర సేవలు, ఆసుపత్రులు, అంబులెన్సులు అభ్యర్థుల వాహనాలకు మినహాయింపు ఉంటుందని ప్రకటించారు.

# ఏఐటీయూసీ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలి : బి. అయోధ్య

మణుగూరు, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి

కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగుతూ ఏఐటీయూసీ బలోపేతానికి కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య పిలుపు నిచ్చారు. శనివారం సిపిఐ కార్యాలయంలో ఆదెర్ల సురేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలో అనేకమంది చదువుకున్నటువంటి నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఓబి కంపెనీలలో కార్మికులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడంలో విఫలమవుతున్నారని వారు ఆరోపించారు. సింగరేణిలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గల సుధాకర్ , ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, కార్యవర్గ సభ్యులు రాము, అవినాష్,, బోసెట్టి సంపత్ ,ప్రసాద్, అన్వర్, సంతోష్ పాల్గొన్నారు.




# కాలిపోయిన మొక్కజొన్నను పరిశీలించిన అధికారులు



గుండాల, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి

గుండాల మండలం పోతిరెడ్డి గూడెం గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు కాలిపోయిన మొక్కజొన్న పంటలను శనివారం అధికారులు పరిశీలించారు. విద్యుత్ శాఖ ఏడిఏ కోటేశ్వరరావు వ్యవసాయ శాఖ ఏవో వెంకటరమణ గుండాల జడ్పీటిసి వాగబోయిన రామక్క గుండాల మండల పరిషత్ అధ్యక్షులు ముక్తి సత్యం కలిసి పంటలను పరిశీలించి పంట పొలాల నుండే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఫోన్లతో మాట్లాడి విషయాన్ని వివరించారు. ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వం దృష్టికి వెళ్లి రైతుల ఆదుకుంటామని అన్నట్లు వారు తెలిపారు. పదిమంది రైతులు 25 ఎకరాలు మొక్కజొన్న నష్టపోయినట్టు గుర్తించిన అధికారులు వివరాలను జిల్లా శాఖ అధికారులకు పంపిస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పెంటన్న, వై వెంకన్న, గుండాల మాజీ సర్పంచ్ కోర సీతారాములు, ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, నాయకులు నారాయణ పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి



ఇల్లందు, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆయా పార్టీల అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని మహబూబాబాద్ పార్లమెంట్ వ్యయ పరిశీలకులు రామ్ కుమార్ గోపాల్ సూచించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని యంసిసి, ఫ్లైయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి, వివిటి, విఎస్టి, కౌంటింగ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల అభ్యర్థుల వ్యయ ఖర్చులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి ( ఎక్స్పెండేచర్ ) సయ్యద్ ఖుర్షిద్, లైజనింగ్ అధికారి తిరుపతయ్య, జిల్లా ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ కాషయ్య, ఇల్లందు అదనపు రిటర్నింగ్ అధికారి సిహెచ్. కోటయ్య, ఇల్లందు అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు, తహసీల్దార్ కోట రవికుమార్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# పని వేళలు మార్చాలని ఐఎఫ్టీయు వినతి



మణుగూరు రూరల్, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి

ఎండలో తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పని వేళలు మార్చాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఎస్ ఓ టు జిఎం శ్యాంసుందర్ శనివారం వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికులు ప్రతి సంవత్సరం మేలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయితే ఈ సంవత్సరం ఏప్రియల్ నెలలోనే ఎండలు దంచి కొడుతున్నాయని దయచేసి యాజమాన్యం స్పందించి పని వేళలు మార్చాలని కోరారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో పారిశుధ్యం రోడ్స్ క్లీనింగ్, ఉద్యానవనాల కాంటాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలని యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు, అదేవిధంగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో నిర్వాసితులకు ఉపాధి కోల్పోయిన వార్డు బాయ్ లకు న్యాయం చేయాలి కాంట్రాక్టర్ల అవినీతిపై విచారణ జరిపించి నిర్వాసితులకు పరుగు పందెంలో అర్హత సాధించిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని, ప్రవేట్ సెక్యూరిటీ గార్డులు అందరికీ ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలని, విధి నిర్వహణలో చనిపోయిన ఇల్లందు ప్రైవేట్ కన్వీనెన్స్ వెహికల్ డ్రైవర్ కంపా ప్రసాద్ కుటుంబానికి భీమా మరియు ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్ కార్మికులందరికీ వాహన డ్రైవర్లకు పర్మినెంట్ కార్మికులకు ఇచ్చినట్లుగా ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు అందజేయాలి , 2024 మార్చి 31 వరకు అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల సి ఎం పి ఎఫ్ జమ వివరాలతో కూడిన పాస్ బుక్ లు ఇవ్వాలి,ఏదైనా అత్యవసర పనులపై విధులకు హాజరుకాలేని కాంటాక్ట్ కార్మికులకు విధిస్తున్న అమానవీయ పెనాల్టీ రద్దు చేయాలి ,కరోనాతో చనిపోయిన కొండాపురం సి. ఎస్. పి కాంట్రాక్ట్ కార్మికుడు పంగా మధుసూదన్ కుటుంబానికి 15 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపునకు చేపట్టిన చర్యలు వేగవంతం చేయాలి పై సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని కోరుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు కే గురుమూర్తి, కే నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, యు. శివరామకృష్ణ, జె సత్యవతి కే రమణ, సిహెచ్ నాగమణి, కే రమాదేవి, వి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# కాలిపోయిన మొక్కజొన్నరైతులను ఆదుకోవాలి



గుండాల, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:

పోతురెడ్డి గూడెం గ్రామంలో ప్రమాదవశాత్తు కాలిపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని న్యూ డెమోక్రసీ నాయకులు గుండాల జడ్పీటిసి రామక్క, ఎంపీపీ ముక్తి సత్యం అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంతో కష్టపడి మొక్కజొన్న పంట వేసి చేతికి అందే సమయంలో ప్రమాదవశాత్తు కాలి బూడిద అవడం బాధాకరమన్నారు. కాలి బూడిదైన మొక్కజొన్న పంటను అధికారులు స్పందించి తక్షణమే రైతులను ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన రైతులు పంటను ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పోతిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన 11 రైతులకు గాను 25 ఎకరాల మొక్కజొన్న పంట నష్టపోయారని వీరిని ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానాల ఉపేందర్ ఉన్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



మణుగూరు, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి

తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పార్లమెంటు కార్యదర్శి వాసిరెడ్డి చలపతిరావు ఆధ్వర్యంలో తమ అధినేత జన్మదినాన్ని పురస్కరించుకుని టీడీపీ శ్రేణులు కేట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయాల్లో నీతి, నిజాయితీతో రాష్ట్ర అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. తెలుగురాష్ట్రాల్లో చంద్రబాబు చేసిన అభివృద్ధి తప్ప, మరేమీ కనిపించదని ఆత్మగౌరవం నినాదంతో ఎన్టీఆర్ టీడీపీని స్థాపిస్తే, ఆత్మవిశ్వాసంతో ఏదైనా చేయగలరని చంద్రబాబు చూపించారని స్పష్టం చేశారు. చంద్రబాబు దార్శనికత, ఆయన పోరాట పటిమ అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. మళ్లీ తెలుగుజాతికి పూర్వవైభవం తీసుకురావాలంటే అది చంద్రబాబు వల్లేనల్లేనని, దీని కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం మాజీ సర్పంచ్ బచ్చల భారతీ, మండల అధ్యక్షుడు దొడ్డి కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ నాభి, డి. గాంధీ, వి వి రాంబాబు, భాగం రవి, ఎం. భద్రయ్య, యార్లగడ్డ రాజా, చావా రామారావు, యెలమటి పూర్ణ, తెలుగు యువత బచ్చల సుమేష్, పోషం రాము, మహిళ నేతలు చావా శ్రీదేవి, రామ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలి

మణుగూరు, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి

ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి కోడిశాల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు కనీస వేతన చట్టం అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. ప్రతి పేదవాడికి ఉపాధి హామీ పనిని కల్పించాలన్నారు. యూపీఏ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం పనిని పేదలకి అందని ద్రాక్షలా మారిందని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని కొలతలకు సంబంధం లేకుండా పని కల్పించాలని పని ప్రదేశాలలో వసతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఉపాధి హామీ అధికారులు నిబంధనలు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. రాళ్ల ప్రదేశాలలో తవడం సాధ్యం కావడం లేదని కూలీలు చెప్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. సాధ్యం కానీ ఎడల ప్రత్యామ్నాయ పనులు చూపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల లెనిన్ బాబు, సత్ర పల్లి సాంబశివరావు, ఉప్పతల నరసింహారావు, ఆఫీస్ కార్యదర్శి గుర్రం నరసయ్య, సభ్యులు ఏదుళ్ళ రాములు పాల్గొన్నారు.



## కార్మికుల పనివేళల్లో మార్పులు చేయాలని వినతి



**ఇల్లందు, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:**

ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున సింగరేణి ఉపరితల గనుల్లో పని వేళలు మార్చాలని కోరుతూ శనివారం ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బృందం ఆద్వర్యంలో ఇల్లందు జీయం జాన్ ఆనంద్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండంతో కార్మికులు విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎండ వేడిమి రోజు 45 డిగ్రీలపైగా తీవ్రత ఉంటుందని తీవ్రమైన వడగాల్పులు వీస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులు విధులు నిర్వహించడం మూలానా కార్మికులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. కార్మికుల సంక్షేమం, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యాజమాన్యం వెంటనే పనివేళల్లో మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, క్లర్క్ స్టాఫ్ ఇంచార్జి షెక్ ముస్తఫా, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొరిమి సుందర్, సంజీవ చారి, హూసేన్, టిజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, బానోత్ బాలాజీ, తిరుపతి, అజ్మీరా కిషోర్, లచ్చిరామ్, వెంగళ రవి, రంజిత్, దాట్ల శ్రీకాంత్, జక్కుల శ్రీనివాస్, సిద్దార్థ్, ఖాదర్, తిరుమల రావు, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పాఠశాలలో ప్రీస్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలి



**టేకులపల్లి, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:**

అంగన్వాడీ పాఠశాలలో ప్రీస్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలని టేకులపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ కెఎం.తార అన్నారు. శనివారం మండలంలోని చింతోని చెలక గ్రామంలో అంగన్వాడీ వార్షికోత్సవాలలో ఆమె హాజరై పిల్లల తల్లులకు ప్రీస్కూల్ ల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ కు పిల్లల్ని పంపించడం వలన శారీరకంగా,మానసికంగా, సాంఘికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జి.లక్ష్మీ, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏప్రిల్ 28న ఏకలవ్య పాఠశాల ప్రవేశ పరీక్ష

**టేకులపల్లి, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:**

ప్రభుత్వ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి ఏప్రిల్ 28న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ ప్రవేశ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని టేకులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ భద్రయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే విద్యార్థులు అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవాలని, తమకు కేటాయించిన పరీక్ష కేంద్రానికి తగిన నిర్ణీత సమయంలో హాజరుకావాలని కోరారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**ఇల్లందు, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:**




తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలను శనివారం తెలుగుదేశం పార్టీ ఇల్లందు సీనియర్ నాయకుడు ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇల్లందు సీనియర్ ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరారు. తెలుగు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆత్మగౌరవ నినాదం ఇస్తే చంద్రబాబు నాయుడు ఆత్మవిశ్వాసంతో ఎలా ఎదగాలో తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆత్మవిశ్వాసం ముందుకు సాగే విధంగా అవకాశాలు కల్పించరన్నారు. 4 దశాబ్దాల రాజకీయాల్లో నీతి, నిజాయితీతో ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని, 28 ఏళ్లకే మంత్రిగా, 9 సంవత్సరాల 9 నెలలు ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు ప్రతిపక్షనేతగా ఇటు రాష్ట్రంలోనూ సేవలందించిన చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఉమ్మడి రాష్ట్రాన్ని ఎంతో ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 60 శాతం ఆదాయం వస్తున్న హైదరాబాద్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎంతో గర్వంగా చెప్పుకుంటున్నామని పేర్కొన్నారు. ఆనాడు హైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని, ఎన్నో అంతర్జాతీయ కంపెనీల హైదరాబాదులో తీసుకురావడంలో చంద్రబాబు నాయుడు పాత్ర కీలకమని తెలిపారు. ఎంతో ఓర్పు, నేర్పుతో నేటి రాజకీయ నాయకులకు ఆయన ఎంతో ఆదర్శమని, అధికారం, ప్రతిపక్షంలో ఉన్న ఎంతో క్రమశిక్షణతో ముందుకు సాగుతారన్నారు. మే 13నే జరిగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ మిత్ర పక్ష పార్టీలతో అధికారంలోకి వస్తుందని నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్యామ్ తివారి, మాటేలా రత్నాకర్, కడారి నటరాజ్, దాసరి గోపాలకృష్ణ, వహిద్ పాషా, వాసం వినీత్, దేవరకొండ నవీన్, ముక్కు శ్రీవెద్, శ్రీకాంత్, నిఖిల్, రాకేష్, ఆటో జానీ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయం - కొత్వాల



**పాల్వంచ, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి**

దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన గాంధీ కుటుంబం నుండి వచ్చిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పాత పాల్వంచలోని 77, 78, 79, 80 పోలింగ్ బూతుల కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పట్ల, గాంధీ కుటుంబం పట్ల, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల అపారమైన నమ్మకమున్నదని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అనే విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడు కోండం వెంకన్న, పాత పాల్వంచ ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్.కె. ఖాజామియా, ఎస్.కె. గౌస్, రెహ్మాన్, కరీం, కాంగ్రెస్ నాయకులు వజ్జల రాము, గడదేసి ప్రభాకర్, లోగాని సురేష్, లోగాని రామకృష్ణ, లోగాని వేణు, వివి చారి, సోములపెల్లి శ్రీదేవి, కొండపల్లి తిరుపతమ్మ, మసనం శరత్, వెంకట్, దుర్గారావు, ప్రభాకర్, తేజ పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి పొదెం వీరయ్య ప్రత్యేక పూజలు



**దుమ్ముగూడెం, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య భద్రాచలం నియోజకవర్గం, దుమ్ముగూడెం మండలం కే లక్ష్మీపురం గ్రామంలో నిర్వహిస్తున్న ముత్యాలమ్మ తల్లి జాతర లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన ఆదివాసీ సాంస్కృతిక నృత్యాలతో నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలకడం జరిగింది, ఆదివాసీ మహిళలు జాతర నిర్వాహకులు అందరితో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచ్చటించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వారితో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరియాల రవికుమార్, సోషల్ మీడియా కనుబుద్ది దేవా, సర్పంచ్ సోడి చలపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు, వరుణ్, పూజారి, సూరి, శోభన్, శేష తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**మణుగూరు రూరల్, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:**

ఎక్సలెంట్ స్టార్ హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు 2023 4 విద్య సంవత్సరానికి గాను చదువుతోపాటు ఇతర సహ పాఠ్య కార్యక్రమాల్లో విద్యార్థులు సాధించిన విద్యా సామర్థ్యాలను గుర్తించి వారికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిఐ సతీష్ కుమార్ హాజరై మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులు కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి కూడా నైతిక విలువలతో కూడిన చదువు చదవాలన్నారు అటువంటి విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యం వారిని వారు అభినందించారు. అదేవిధంగా పాఠశాల చైర్ పర్సన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మా విద్యా సంస్థ వివిధ శాఖలుగా ఏర్పడి ఉన్నత విద్య సామర్థ్యాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటున అందిస్తూ నెంబర్ వన్ సంస్థగా ఎదగడం సంతోషంగా ఉందన్నారు.

అంతేకాకుండా అనేకమంది ప్రముఖులు వారి సంస్థను కొనియాడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఖాదర్ యాకోబ్ షరీఫ్ ప్రైమరీ ప్రిన్సిపల్ సమియా నయ్యర్ జీనత్ మేడం పాల్గొన్నారు.

# ఉగాది ఉత్సవాలు విజయవంతం

## ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపిన పాల్వంచ కళాపరిషత్

**పాల్వంచ, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి**

ఏప్రిల్ 9,10,11 తేదీలలో 3 రోజులపాటు జరిగిన ఉగాది ఉత్సవాలను జయప్రదం చేసిన పాల్వంచ పట్టణ ప్రజలు, కవులు, కళాకారులకు పాల్వంచ కళా పరిషత్ శనివారం అభినందనలు తెలిపింది. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా పాల్వంచలోని వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో పాల్వంచ కళా పరిషత్ ఉగాది ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

**ఉగాది ఉత్సవాల ప్రారంభ సంబరాలు:**

ఏప్రిల్ 9న అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఉగాది ఉత్సవాలకు మొదటిరోజు కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. బ్రహ్మశ్రీ గోడవర్తి సంపత్ కుమార్ అప్పలా చార్యులు పంచాంగ శ్రవణం వినిపించారు. అనంతరం మొదటిరోజు ఉగాది ఉత్సవాల్లో వరలక్ష్మి నృత్యాలయం వారు చేసిన భరతనాట్యం, బేరాల లక్ష్మీ బృందం చేసిన కోలాటం నృత్యం రమాదేవి బృందం చే కూచిపూడి నృత్యం, జై భీమ్ కళాబృందం జానపద నృత్యాలు అందర్నీ అంతగానో ఆకట్టుకున్నాయి. ఖమ్మం కామెడీ కింగ్ వారి హాస్య వల్లరీ, ఫైర్ డాన్స్ ప్రదర్శనలు అందరి మన్ననలు పొందారు.

**బొమ్మతో మస్తు జోకులు :**

అంతర్జాతీయ ప్రముఖ మిమిక్రీ కళాకారుడు సిల్వర్ స్టార్ చేసిన వెంట్రి లాక్విజం అందర్నీ కడుపుబ్బ నవ్వించింది. సిల్వర్ స్టార్ టాలెంట్ కు అక్కడ ఉన్న వారంతా మంత్రముగ్ధులయ్యారు. షో అయ్యే వరకు ప్రతి ఒక్కరు ఎంతగానో ఎంజాయ్ చేశారు.

**ప్రతిభావంతులకు సన్మానం:**

ఏప్రిల్ 9న జరిగిన కార్యక్రమంలో ఉగాది పురస్కారాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబుకు ఉగాది ఉత్సవ కమిటీ అందజేసింది. అదేవిధంగా 10వ తేదీన జరిగిన సభ కార్యక్రమంలో జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ నుమాన్, ప్రజలకు వైద్య సేవనందిస్తున్న డాక్టర్ రావులపల్లి సునీల్ కుమార్ లను ఉగాది ఉత్సవ కమిటీ ఘనంగా సత్కరించింది.





**సభా కార్యక్రమం.. సాంస్కృతిక ప్రదర్శనలు:**

ఏప్రిల్ 11న జరిగిన సభా కార్యక్రమంలో ఎస్.కె మున్నా బృందం నాదస్వరం, జి శ్యామ్ మాస్టర్ శిష్య బృందం చే భరతనాట్యం జానపద నృత్యాలు, ఎస్.కె కాసిం చే శ్రీ మహా విష్ణు పానుపు సేవ – నృత్యరూపకం, వరంగల్ జానపద కళాకారుల బృందం చే పల్లె కలలు నృత్య రూపకం ప్రదర్శనలు ప్రతి ఒక్కరిని ఎంతగానో అలరించింది.

**ప్రశంసల వెల్లువ:**

పాల్వంచ కళా పరిషత్ ఉగాది ఉత్సవాలకు ప్రజలు, ప్రముఖులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రశంసిస్తున్నారు. పండగ అంటే సినిమాలకు, షికారులకు వెళ్తూ యువత మన సంస్కృతి సంప్రదాయం మరిచిపోతున్న రోజుల్లో మన తెలుగువారి నూతన సంవత్సరం "ఉగాది" విశిష్టతను అందరికీ తెలిసేలా ఉగాది ఉత్సవాలను పాల్వంచ కళా పరిషత్ వారు 3,4 రోజులపాటు ప్రతి ఏడాది నిర్వహించడం గొప్ప విషయమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఉగాది ఉత్సవాలు కళాపరిషత్ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు, అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ నామా బుచ్చయ్య, గొర్రెపాటి రమేష్, కోశాధికారి లింగమూర్తి, సహాయ కార్యదర్శి ఇంటూరి రవి తదితరుల నేతృత్వంలో విజయవంతంగా ముగిసాయి.





## ఆర్ డబ్ల్యూఎస్ ఏఈఈ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

**ములకలపల్లి, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:**



ములకలపల్లి ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంట్రా ఏ ఈ ఈ సి హెచ్ ఆర్ ఎస్ ఎస్ వి ప్రసాద్ పై అధికారులు విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలని ములకలపల్లి వైస్ ఎంపిపి కోడుమూరి పుల్లారావు, కో అప్షన్ సభ్యులు జబ్బార్, ఎంపిటిసి నుపా సరోజినిలు శనివారం ఎంపీడీఓ భారతి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వై ఎస్ ఎంపిపి కోడుమూరి పుల్లారావు మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో పని చేసే అధికారిపై సస్పెన్షన్ వేటు వేయడం బాధాకరమని అన్నారు. మండలం లోని 103 గ్రామాలలో ఎక్కడా మంచి నీటి సమస్య లేదని, ఒక్కరోజు గ్రామంలో తాగునీరు సమస్య వస్తే నవమి విధుల్లో ఉన్నా పరిష్కరించారన్నారు. కానీ అధికారులు ఎటువంటి విచారణ నిర్వహించకుండా సస్పెన్షన్ వేటు వేయడం బాధాకరమన్నారు. అధికారులు వెంటనే ఏ ఈ పై విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

**ఏ ఈ కి మద్దతు తెలిపిన ఆదివాసీ నాయకులు**

ములకలపల్లి మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంట్రా ఏ ఈ పై విధించిన సస్పెన్షన్ వేటు ను ఎత్తివేయాలని ఆదివాసీ నాయకులు సోయం బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఏ ఈ కి మద్దతు తెలిపారు.

## తీరు మార్చుకోని పర్ణశాల బోట్ నిర్వహణ యాజమాన్యం

**నిబంధనలు పాటించని నిర్వాహకులపై అధికారుల నిర్లక్ష్య ధోరణి**

**భక్తుల, పర్యాటకుల, ప్రజల ప్రాణాలు తో చెలగాటం ఆడటం దుర్మార్గం**

**దుమ్ముగూడెం, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి**





పర్ణశాల బోట్ పర్యాటకుల కు రక్షణ కల్పించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దుమ్ముగూడెం మండల కమిటీ డిమాండ్ చేశారు. పర్ణశాల పుణ్యక్షేత్రం వద్ద నడుపు తున్న బోటు కాంట్రాక్టు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని, వారి పై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న అన్నారు. బోటు నిర్వా హకులు గత కొన్ని రోజుల క్రితం పర్యాట కులకు రక్షణ లేకుండా నడుపుతున్నారని, సోషల్ మీడియా ద్వారా అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. అయిన ప్పటికీ కాంట్రాక్టర్ పై చర్య తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని తెలిపారు. అంతేకాకుండా పర్యాటక ప్రాంత మైన బోటు రేవులో తక్షణ రక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం మరియు పోలీస్ సిబ్బందికి మంచినీళ్లు, నీడ ఏర్పాటు చేయాలని, ఇప్పటికైనా అధికారులు స్పందిం చాలని, స్పందించని ఎడల ప్రజల పక్షాన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పోరాడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండ చరణ్ ,మండల కార్యదర్శి సాయన్న మాట్లాడారు. నారాయణ, భీమరాజు పాల్గొన్నారు.